## కలెక్టరేట్ ప్రజావాణికి 150 దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 150 ధరఖాస్తులు అందినట్లు జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఆమె జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు సూచించి పెండింగ్‌లో పెట్టకుండ వాటిని పరిష్కరించాలని ఆమె సూచించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజావాణి కోసం కలెక్టరేట్‌కు పెద్ద ఎత్తున విచ్చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి,పాల్గొన్న అధికారుల దృశ్యం




## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజా సమస్యలపై 125 ఫిర్యాదులను అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన అధికారులకు అందజేసి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పి సీఈవో జానకి రెడ్డిలతో పాటు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.





సమగ్ర స్వరూపం గ్రంథాన్ని కలెక్టర్ అందజేస్తున్న దృశ్యం

## జిల్లా గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో భాషా సాహిత్య రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్ ఇటీవల ప్రచురించిన వికారాబాద్ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య సోమవారం కలెక్టర్‌కు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అత్యంత క్రియాశీలంగా సాగుతున్నామని ఇకపై భాషా సాహిత్యాలకు కూడా తగిన ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ఇప్పటివరకు పూర్వపు రంగారెడ్డి జిల్లా భాగంగా ఉన్న వికారాబాద్ జిల్లా ఈనాడు అన్ని రంగాలోన్ల తన ప్రతిభను చాటుకుంటున్నదని ఈ అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్ ప్రచురించిన గ్రంథాన్ని అందరికీ అందించే ఏర్పాటు చేస్తామని నారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ జిల్లా గొప్పదనం గురించి తెలుసుకోవాలని సూచించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతూ...నిజాం కాలంలో 80 సంవత్సరాల కిందట వెలసిన సారస్వతి పరిషత్తు తెలుగు భాష పరిరక్షణకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ 33 జిల్లాల చరిత్ర సంస్కృతి, భాషా సాహిత్యాలు కళలు మొదలైన అంశాలపై సమగ్ర గ్రంథాలను వెలువరిస్తుందని ఇప్పటికీ 16 జిల్లాలు పూర్తయ్యాయని వివరించారు. ఈ గ్రంథాన్ని రూపొందించడంలో పరిషత్తుకు తోడ్పడిన అవధాని అంజయ్య ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డిపై ఆశువుగా పద్యాన్ని ఆలపించారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాత వార్త :** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా అదికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 158 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

### అంకుశాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యల తీసుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ పరిధిలో పలుచోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో మాజీ వార్డు సభ్యుడు పిట్టల రాజు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఇంతకు ముందే పలు చోట్ల అక్రమంగా నిర్మాణాలు జరిగిన పంచాయతీ కార్యదర్శి పట్టించుకోలేదని తెలిపారు. తాజాగా గ్రామంలోని సర్వేనెంబరు 270 బై పిలో దాదాపు మూడు వందల గజాల స్థలంలో రేకుల షెడ్డు ఎలాంటి అనుమతి లేకుండానే నిర్మాణం చేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ కట్టడాల కారణంగా పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నారని సదరు మాజీ వార్డు సభ్యుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చల్లానర్సింహ్మారెడ్డిపై ధిక్కార స్వరాలు

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో ముదురుతున్న అంతర్గత కుమ్ములాటలు**

**కెఎల్ఆర్ ముందే జిల్లా పార్టీ అధ్యక్షుని తొలగించాలని**

**ముకుమ్మడిగా కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**ఈ విషయం తన పరిధిలోకి కాదని దాటవేసిన కెఎల్ఆర్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ ఫిబ్రవరి 5 ( ప్రభాత వార్త)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డిపై దిక్కార స్వరాలు రోజు రోజుకు అధిక మవుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో పలు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమికి కారణమంటు విమర్శలు వ్యక్తంచేస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో సాక్షాత్తు టికెట్ ఆశించిన ఆయన స్వంత నియోజకవర్గంలో పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణము చల్లా నర్సింహ్మారెడ్డి కారణమని పలువురు జిల్లాలోని, మండలాల సీనియర్ నాయకులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆరోపణలు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంలో చల్లా నర్సింహ్మారెడ్డి మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు కాలం గడిపేస్తున్నారు. గత శాసన సభ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని పలు నియోజ కవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రత్యర్థి పార్టీ బిఆర్ఎస్ చేతిలో ఘోరంగా ఓటమి చేందారు. మహేశ్వరం, ఎల్‌బి నగర్, రాజేంద్రనగర్, చేవేళ్ల శేరిలింగంపల్లి, నియోజకవర్గా ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పరాజయం పొందిన విష యం తెలిసిందే. ఈ నాలుగు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పిసబితాఇంద్రారెడ్డి, సుదీర్‌రెడ్డి, కాలే యాదయ్యలు గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలుగా గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలోకి వెళ్లిన ఈ మూడు నియోజకవర్గాల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవడంలో జిల్లా అధ్యక్షునిగా చల్లా వైపల్యం చెందారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్, మహేశ్వరం మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమీక్ష సమావేశం తుక్కుగూడలోని నియోజకవర్గం ఇంఛార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఫాంహౌజ్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కెఎల్ఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముందుగా జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సిం హ్మారెడ్డిని తక్షణమే మార్చాలని లేక పోతే వచ్చె పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దుష్పలితాలు వస్తాయని కెఎల్ఆర్ ముందే ముక్కుసూటిగా పలువురు సీనియర్ నాయకులు ఆరోపణలు చేశారు. జిల్లా అధ్యక్షుని మార్పు విషయం తన పరిధిలోనిది కాదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పెద్దలు చూసుకుంటారని ఆయన పార్టీ నేతలను సము దాయించారు. సాక్షాత్తు కెఎల్ఆర్‌కే వ్యతిరేకంగా పనిచేశారని పలువురు మహేశ్వరం, కందుకూర్ మండల కాంగ్రెస్ నాయ కులు కెఎల్ఆర్ దృష్టికి తెచ్చినప్పటికి కెఎల్ఆర్ పెద్దగా పట్టించుకోకుండా మహేశ్వరం కందుకూర్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకోసం అందరు కలిసికట్టుగా పనిచేయా లని ఆయన పిలుపు నిచ్చారు. గతంలో సబితాఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా నియమించిని చల్లాను పార్టీ పదవి నుంచి తొలగించాలన్నారు. ఇలాంటి విమర్శలు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో వ్యక్తమవుతుండడంతో చల్లా నర్సింహ్మారెడ్డి ఈ మధ్యకాలంలో ఆయన పెద్దగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పల్గోన కుండా కేవలం గాంధీ భవన్ వంటి కార్యక్రమాలకు అధిక ప్రధాన్యతనిస్తున్నారు. ఎఐసిసి పెద్దలు రాష్ట్ర ఇంఛార్జీ నాయకులు వచ్చినపుడు మాత్రమే కనిపిస్తు కాలంగడుపుతున్నారు. ఇదిలా ఉండగా ఆయన మాత్రం రాష్ట్రంలో కొంతమంది సీనియర్ నాయ కుల అండదండలతో కాంగ్రెస్ పార్టీ జిల్లా పదవిని మాత్రం వదులుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతా పలు జిల్లాల అధక్షులను మార్చిన రంగారెడ్డిలో మాత్రం చల్లా నర్సింహ్మారెడ్డిని కొనసాగించడంలో అంతర్యమేమిటని పలువురు రాష్ట్ర నాయకులను ప్రశ్నించినా కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎమి జరుగుతుందో కూడా అంతుబట్టని విషయమని పలువురు రాజకీయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. తుక్కుగూడలో జరిగిన కార్యక్రమంలో మహేశ్వరం సీనియ ర్ నాయకుడు ఎనుగు జంగారెడ్డి, క్రిష్ణనాయక్, వెంకట్రామ్‌రెడ్డి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, రఘుమారెడ్డి, అవుల యాదయ్య, మంత్రి బాల్‌రాజ్, అంజనేయులు, పాండు నాయక్, మాజీ జట్పిటిసి సభ్యుడు యాచారం జంగయ్య, మాజీ ఎంపిటిసి సభ్యుడు దోమ జగన్‌మోహన్‌రెడ్డి, లాజర్, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జానిపాష, మల్లేశ్, నారాయణ. యాదగిరి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గ సమావేశంలో పాల్గొన్న కెఎల్ఆర్, జంగారెడ్డి



# తూంకుంట, నాగారం మున్సిపాల్టీల చైర్మన్,వైస్‌చైర్మన్లపై అవిశ్వాసానికి కలెక్టర్‌కు పత్రాలు

## కలెక్టరేట్ వద్ద కౌన్సిలర్ల హంగామా..? మున్సిపల్ క్యాంపు రాజకీయాలు షురూ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

తూంకుంట, నాగారం మున్సిపాల్టీలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు కౌన్సిలర్లు వేరువేరుగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి ఆయా మున్సిపాల్టీల చైర్మన్లపై, వైస్‌చైర్మన్లపై అవిశ్వాసం పెడుతున్నట్లు నోటీసు పత్రాలు కలెక్టరేట్‌లో అందజేశారు. తూంకుంట మున్సిపాల్టీకి సంబంధించి చైర్మన్‌పై అవిశ్వాసంకు సంబంధించి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు 11మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన వాటిని ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస నోటీసు పత్రాలను అందజేసినట్లు, వైస్‌చైర్మన్‌పై కూడ అవిశ్వాస తీర్మాణానికి సంతకాలు పత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేసినట్లు కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, పి.పాండులు తెలిపారు. ఇక నాగారం మున్సిపాల్టీకి చెందిన 14మంది కౌన్సిలర్లు విచ్చేసి కలెక్టర్ గౌతమ్ కలిసి ఆయన సూచనల మేరకు డిఆర్ఓ హరిప్రియను ఛాంబర్‌లో కలిసి చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం పెడుతున్నట్లు నోటీసు పత్రాలను ఆమెకు అందజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు తూంకుంట మున్సిపాల్టీకి చెందిన 11మంది కౌన్సిలర్లు చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుపై, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డిలపై అవిశ్వాసం పెట్టటానికి సంతకాలు చేసిన పత్రాలతో కలెక్టరేట్‌కు ఇద్దరు కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, పి.పాండులు విచ్చేసి కలెక్టర్ గౌతమ్‌కు అందజేశారు. తూంకుంట మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు 11మంది సంతకాలు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. తూంకుంట మున్సిపాల్టీ కౌన్సిలర్లు ఆర్.పూజ, పి.పాండు, ఎస్.రజిని, ఎస్.మధుసూదన్‌రెడ్డి, బి.రాజుయాదవ్, జి.లక్ష్మి, కె.సురేశ్, కె.నర్సింగ్‌రావు, బి.యాదమ్మ, కె.ఉమ, ఇ.ఉమ 11మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం పెడుతున్నట్లు నోటీసులు ఇవ్వటం జరిగిందని అన్నారు. అయితే తూంకుంట మున్సిపాల్టీలో 16మంది కౌన్సిలర్లు ఉండగ వీరిలో 11మంది అవిశ్వాసం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ వారు సంతకాలు చేశారు. అదే విధంగ నాగారం మున్సిపాల్టీ చైర్మన్ కె,చంద్రారెడ్డిపై, వైస్‌చైర్మన్ మల్లేశ్‌లపై అవిశ్వాసం పెడుతున్నట్లు ఆ మున్సిపాల్టీకి చెందిన 14మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచనల మేరకు డిఆర్ఓ హరిప్రియకు నేరుగా కలిసి అవిశ్వాస నోటీసు పత్రాలను అందజేసినట్లు వారు తెలిపారు. అయితే నాగారం మున్సిపాల్టీలో 20మంది కౌన్సిలర్లు ఉండగ వీరిలో 14మంది కౌన్సిలర్లు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కౌన్సిలర్లు సి.సరిత, ఇ.నాగేశ్, జి.కలావతి, బి.టి.లక్ష్మి, ఎ.లావణ్య, జి.సబిత, కె.అనిత, ఆర్.ప్రియాంక, ఎం.రేణుక, ఎం.వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, హరిబాబు, శ్రీనివాస్‌గౌడ్, ఎ.సుమిత్రలు అవిశ్వాసం కోసం సంతకాలు చేశారు. వీరిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. ఇదీ ఇలా ఉండగ తూంకుంట మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు సోమవారం తెల్లవారు జాముననే క్యాంపునకు తరలించినట్లు సమాచారం. చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టటానికి ముందస్తుగా కౌన్సిలర్లను తరలించినట్లు, అయితే ప్రణాళిక ప్రకారం అవిశ్వాసం కోసం జరుగుతుందా..లేక ముందస్తుగ సర్దుబాటుకు జరుగుతుందా అనేది ప్రశ్నార్థకంగ మారి అవిశ్వాస ప్రక్రియకు దారి చర్చనీయాంశంగ మారింది. ఇదీ ఇలా ఉండగ నాగారం మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు 14మంది కూడ క్యాంపునకు వెళ్లె అవకాశం ఉందని, మరీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసర తీర్మాణంకు సంతకాలు చేసిన వారు వారితో కలుస్తారా..లేక అవిశ్వాసం వరకు వెళతారా అనేది కూడ వేచి చూడాల్సి ఉంది మరీ..ఇక తూంకుంట, నాగారం మున్సిపాల్టీలకు సంబంధించి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ అవిశ్వాసం విషయంపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పవచ్చు. ఆ రెండు మున్సిపాల్టీల కౌన్సిలర్ల రాకతో కలెక్టరేట్ వద్ద రాజకీయ వాతావరణంతో హంగామా కనిపించింది. నాగారం మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు పలువురు మాట్లాడుతూ వార్డుల అభివృద్ధికి నిధులు సమానంగ కేటాయించలేదని, కౌన్సిలర్లు వార్డుల సమస్యలు పరిష్కరించాలని కోరినా అంతగ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు స్పందించలేదని, వార్డుల అభివృద్ధి కోసం, కౌన్సిలర్లకు న్యాయం జరగటానికి చైర్మన్‌పై, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసంకు సంతకాలు చేయటం జరిగిందని కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆ కౌన్సిలర్లు పేర్కొన్నారు.



నాగారం మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు ఆ చైర్మన్,వైస్‌చైర్మన్లపై అవిశ్వాసం కోసం నోటీసు పత్రాలు కలెక్టరేట్‌లో అందజేసిన కౌన్సిలర్ల దృశ్యం



నాగారం మున్సిపల్ కౌన్సిలర్లు డిఆర్ఓ హరిప్రియకు అవిశ్వాసంకు పత్రాలను అందజేసిన దృశ్యం




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.శశాంక

## బ్యాంకర్లు పంటల ఆర్థికస్థాయి నిర్ణయంలో ఉదారంగా వ్యవహరించాలి : కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బ్యాంకర్లు పంటల ఆర్థిక స్థాయి(స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) నిర్ణయంలో ఉదారంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. వివిధ పంటలకు ఆర్థిక స్థాయి నిర్ణయంపై సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల బ్యాంకర్లు, ఎల్డిఎంలు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స, పశుసంవర్థక, అనుబంద శాఖల అదికారులతో కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆయా పంటలకు స్కేల్ ఆప్ ఫైనాన్స్ ఎక్కువగా ఇస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. బ్యాంకులు ఇచ్చే స్కేల్ ఆప్ ఫైనాన్స్ మొత్తాన్ని పెంచినట్లయితే ఎకరాకు రుణ సహాయం సైతం పెరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆర్థిక సాయం నిర్ణయంపై ఉదారంగా ఉండాలన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్రస్థాయికి ప్రాదిపాదించాలని సూచించారు. ముఖ్యంగా అన్ని రకాల పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ సానుకూలంగా ఇచ్చేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అంజిలప్ప, మత్స శాఖ అధికారి సుకీర్తి, వ్యవసాయ శాఖ అదికారిణి గీతారెడ్డి, ఉమ్మడి జిల్లాల సెరికల్చర్ ఉద్యాన శాఖల అధికారులు, ఉమ్మడి జిల్లాల ఎల్డిఎంలు, నాబార్డ్ అధికారి, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 8 రైళ్లను నిలిపి వేసిన అధికారులు




రైల్వే స్టేషన్‌లో అధికారులు ఏరా ్పటు చేసిన సూచిక బోర్డు

**నవాబుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

సికింద్రాబాద్ నుంచి ఆయ ప్రాంతాలకు రాకపోకలు సాగించే 8 రైళ్ల రాకపోకలను నిలిపి వేసినట్లు రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌లో సూచిక బోర్డులను ఏరా ్పటు చేశారు. సోమవారం ఈ నెల 6 తేదీ నుంచి 11వ తేదీ వరకు రైళ్లను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. రాకపోకలను నిలిపి వేసిన రైళ్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి సితాపూర్ వరకు నడిచే రైలు, సితాపూర్ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే రైలు, వాడి నుం చి ఫలక్‌నమా వరకు నడిచేరైలు, ఫలక్ నామ నుంచి వాడివ రకు నడిచే రైలు, సికింద్రాబాద్ నుంచి వికారాబాద్ వరకు నడిచే రైలు, వికారాబాద్‌నుంచి సికింద్రాబాద్‌కు నడిచే రైలు, గుంటూరు నుంచి వికారాబాద్ వరకు నడిచే రైలు, వికారాబాద్ నుంచి గుంటూ రుకు నడిచే రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు పేర్కొన్నారు. రైలు పట్టాల వంతెనల మరమ్మతుల పనుల కోసం ఈ రైళ్లరాక పోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. దీని ప్రయాణికులు సహకరించాలని వారు కోరారు.

# రిసార్టుల్లో జార్కండ్ బీహార్ ఎమ్మెల్యేల క్యాంప్ రాజకీయాలు

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల క్యాంప్ రాజకీయాలు, భారీగా భద్రత ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ పిబ్రవరి 5 (ప్రభాతవార్త)** గత మూడు నాలుగు రోజులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు రిసార్టులు ఎమ్మెల్యేలకు క్యాంప్ శిబిరాలకు నిలయంగా మారాయి. జిల్లా లో జార్కండ్, బీహర్ రా ష్ట్రాలకు చెందిన కాంగ్రేస్.జెఎంఎం, ఆర్ జెడి తోపాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు నేరుగా ఆయా రాష్ట్రాలనుంచి ప్రత్యేక విమానాల్లో శంషాబాద్ రాజీవ్‌గాంధీ విమానాశ్రయానికి చేరుకోవడం జరిగింది. వెనువెంటనే వారిని స్థానికంగా జిల్లాలోని పలు రిసార్టులకు తరలించారు. ప్రత్యేక వాహనాల్లో భారీ భద్రతతో వారిని స్థానికంగా ఉమ్మడి జిల్లాలోని శామీర్‌పేట లియోనియా రిసార్టుకు తరలించిన విషయం తెల్సిందే. ఇదిలా ఉండగా అదివారం మరో రాష్ట్రానికి చెందిన బీహార్‌కు చెందిన 22 మంది ఎమ్మేల్యేలను ఇబ్రాహీంపట్నం నియోజకర్గంలోని ఆగపల్లి సమీ పంలోని సిరినేచర్స్ వ్యాలీ రిసార్టుకు ప్రత్యేక బస్సుల్లో తరలించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా గత మూడు నాలుగు రోజులుగా జార్కండ్, బీహర్ రాష్ట్రాల ఎమ్మేల్యేలు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి యోగ క్షేమాలతోపాటు తగిన వసతులు కూడా కల్పి స్తుందని సమాచారం, స్థానికంగా ఇబ్రాహీంపట్నం ఎమ్యేల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డితోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు కూడా ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అదేశాల మెరకు ఈ ఈ ఏర్పాట్లు కొనసా గుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరుపున వారికి స్వాగతం పలికినట్లు సమాచారం. జర్కండ్‌చెందిన ఎమ్మెల్యేలు బేగంపేట విమానాశ్ర యానికి వచ్చి లియోనియా రిసార్టులో ఉండి తిరిగి స్వరాష్ట్రానికి చేరు కున్నారు. బీహర్ కాంగ్రేస్ ఎమ్మెల్యేల భద్రత విషయంలో ఇబ్రాహీంపట్నం సమీపంలోని సిరినేచర్స్ వ్యాలీ రిసార్టు వద్ద స్థానికంగా మహేశ్వరం డిసిపి సునితారెడ్డి పర్యవేక్షణలో భారీగా పోలీసు బందోబస్తో ఏర్పాటు చేశారు. స్థానికంగా రిసార్టుకు వచ్చి పోయే వారిపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు
# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: మురళీధర్ రావ్



కంటోన్మెంట్ లలితా నగర్‌లో చాయిపే చర్చలో ప్రసంగిస్తున్న బిజెపి నేత మురళీధర్ రావ్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: దేశ సమగ్రాభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని దేశం, ధర్మం సామాజిక గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి దక్కిందని, అందు వల్ల మరో సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని మధ్యప్రదేశ్ బిజెపి ఇన్‌ఛార్జి మురళీధర్ రావ్ తెలిపారు. ఆదివారం రాత్రి కంటోన్మెంట్ 5వ వార్డు లలితా నగర్‌లో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కన్వీనర్ ముశం దామోదర్ రావ్, ఎం.రాముల ఆధ్వర్యంలో నిర్వహించిన చాయిపే చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో ్ల బిజెపి అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మురళీధర్ రావ్‌కు 2200 సంవత్సరానికి చెందిన శతవాహన కాలం నాటి నాణెమును జ్ఞాపికగా దామోదర్ రావ్ అందజేసి ఘనంగా సత్కరించారు.

# వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం

**ఎపి రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ మాజీ చైర్మన్ చిన్నయ్యదొర**


సమావేశంలో మాట్లాడుతున్న చిన్నయ్యదొర

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గతంలో జరిగిన ఎన్నికల్లో ఆనేక హామీలు ఇచ్చి ప్రజల్లో సానుభూతికోసం కొడికత్తి శ్రీను కేసు, మాజీ మంత్రి వివేకానందరెడ్డి గొడ్డలివేటుతో అధికారాన్ని చేజిక్కించుకున్న సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఇవే తిరగబడి ఆయన ఓటమికి కారణాలవుతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ మాజీ చైర్మన్ గొరకపూడి చిన్నయ్యదొర విమర్శించారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యాపాన నిషేదాన్ని అమలు చేస్తానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని, అందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తానని ఇలా లేక్కాపత్రం లేకుండా హామీలు గుప్పించిన జగన్ చేసింది ఏమిలేదని ఆరోపించారు. సోమవారం నాడిక్కడ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతున్నదని, విద్యుత్, బస్ చార్జీలు విపరితంగా పెరిగాయని, నిత్యావసర వస్తువుల ధరలు అకాశాన్ని అంటుతున్నాయని, ప్రజల ఆస్తుల, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని మూడు రాజధానుల పేరిట అమరావతి ప్రజలను హింసించడం, వేలాది కేసులు పెట్టడం, రోడ్లు ఘోరంగా మారడం, తదితర ఆనేక ప్రజా వ్యతిరేక విధానాలే జగన్ మెడ చుట్టు ఉన్నాయని వీటి కారణంతోనే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలి


వృద్దులకు కళ్ళద్దాలను పంపిణి చేస్తున్న లయన్స్ క్లబ్ మెంబరు నర్సింహులు

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కంటి చూపులేక చికటితో జీవితాన్ని గడుపుతున్న అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ వంతు బాధ్యతగా అందరూ కృషి చేయాలని మీర్‌పేట లైన్స్ క్లబ్ మెంబరు పొట్లచెరువు నర్సింహులు విజ్ఞప్తి చేశారు. నేత్రాలు లేని వారి జీవితాలు గాడాంధకరమేనని, కంటి చూపులేక బాధపడుతున్న వారికి చేయూత నిచ్చి అదుకోవాలన్నారు. శ్రీకర సత్య సహకార సమాఖ్య ఆధ్వర్యంలో కనుకుంట్ల వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం జగ్గంగూడెం గ్రామం వాసులకు సోమవారం నాడిక్కడ ఉచితంగా కళ్ళద్దాలను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్‌లు దేశవ్యాప్తంగా అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంతో కృషి చేస్తున్నాయని, ఉచితంగా నేత్రాల పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్సలు చేస్తున్నాయని, మందులు, కళ్ళద్దాలు ఉచితంగా పంపిణి చేస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ మాట్లాడుతూ 80 మంది పేదలకు ఉచితంగా కళ్ళద్దాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. సభ్యుడు మనగండ్ల శ్రీనివాస్‌గుప్తా, కిష్టయ్య, పి.సురేష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కండక్టర్, డ్రైవర్లపై దాడి చేసిన వ్యక్తులు అరెస్ట్

ముషీరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఆర్టీసి బస్సు కండక్టర్, డ్రైవర్లపై అకారణంగా గొడవపడి, దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి ఫరూక్‌నగర్‌కు చెందిన ఆర్టీసి బస్సు చాంద్రాయణగుట్ట నుండి రాణిగంజ్ డిపోవైపు వెళ్తూ ఉంది. ఈ క్రమంలో బస్సు ట్యాంక్‌బండ్ చిల్డ్రన్ పార్కు వద్దకు రాగానే మహ్మద్ మజిద్ (32), మహ్మద్ కాసిమ్(29) అనే ఇద్దరు బైకుపై బస్సుకు అడ్డంగా వచ్చి, డ్రైవర్‌తో గొడవ పడ్డారు. అంతేకాకుండా బస్సులోకి ఎక్కి చేతి లో క్రికెట్ బ్యాట్‌లు పట్టుకుని డ్రైవర్‌మీదకు, కండ క్టర్ మీదకు దాడి చేశారు. ఈ దాడిలో కండక్టర్ వి.రమేష్ (45) ఎడమ చెయ్యి విరిగిపోగా, డ్రైవర్ షేక్ అబ్దుల్ షాకూర్ (42) స్వల్పంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసు లు ఘటనా స్థలికి చేరకుని డ్రైవర్, కండక్టర్లను చికి త్స నిమిత్తం గాంధీ హాస్పటల్‌కు తరలించి, నిందితు లను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# గురుకుల అభ్యర్థుల ఫలితాలు వెంటనే ప్రకటించాలి


ధర్నా చేస్తున్న గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులు

**గురుకుల మహిళా అభ్యర్థులు**

ధర్నాచౌక్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: గురుకుల పోటీ పరీక్షలు వ్రాసిన అభ్యర్థుల ఫలితాలు వెంటనే ప్రకటించాలని గురుకుల మహిళా అభ్యర్థులు డిమాండ్ చేశారు. సోమవారం గురుకుల పరీక్షలు వ్రాసిన మహిళా అభ్యర్థులు ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలలో ఖాళీగా ఉన్న 9,210 పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించారు కానీ ఫలితాలు మాత్రం నేటి వరకు ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పురుష అభ్యర్థులు ఆరిజెంటల్ విధానాన్ని అమలుచేసి, ఫలితాలు ప్రకటించాలని కోర్టును ఆశ్రయించటం వల్ల అభ్యర్థులు అందరికీ ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. ఆరిజెంటల్ విధానాన్ని అమలుచేయటం అంటే మహిళా అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, మహిళా అభ్యర్థులకు నష్టం కలిగించే విధంగా ఆరిజెంటల్ విధానం సరికాదని, వర్టికల్ విధానంలోనే గురుకుల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అభ్యర్థులు జ్యోత్స్న, హాస్మ, దీప్తి, సుజాత, మాధురి, ప్రసన్న తదితర అభ్యర్థులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ క్రీడాకారులకు పెద్ద పీట వేస్తూ ప్రోత్సహిస్తుంది


జాతీయ సైక్లిస్ట్ క్రీడాకారుడు మాక్స్‌వెల్ దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాంచదర్ రావు

తార్నాక, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మోడీ సర్కార్ క్రీడాకారులకు పెద్ద పీట వేస్తూ ప్రోత్సహిస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. క్రీడాకారులను గుర్తించి గౌరవించాలనే భారత ప్రధాని నరేంద్రమోది పిలుపు మేరకు బీజేపీ మహిళా మోర్చ ఆద్వర్యంలో జాతీయ క్రీడాకారుడిని ఘనంగా సత్కరించారు. తార్నాక విజయపురి కాలనీలో ఉండే జీతీయ సైక్లిస్ట్ మ్యాక్స్ వెల్ ట్రివర్ నివాసానికి రామచందర్‌రావు, మహిళా మోర్చనాయకులు వెల్లి ఆయన దంతతులను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సంర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ సుమారు పదేళ్లపాటు జాతీయ స్థాయిలో సైక్లింగ్ ఛాంపియన్‌గా ప్రతిభ చాటిన మాక్స్‌వెల్ ట్రివర్ దంపతులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం మహిళా మోర్చ జాతీయ ఇంచార్జి ఇంచార్జి వినితా సింగ్ మాట్లాడుతూ ఎంతో మందికి మాక్స్ వెల్ ఉచితంగా సైక్లింగ్‌లో శిక్షణ ఇస్తూ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. వానతి శ్రీనివాసన్, స్పోర్ట్స్ ఎనెక్ట్ ప్రోగ్రాం ఇంచార్జి అల్కా మనోజు, కోఆర్డీనేటర్ మాక్సివెల్, నాయకులు శ్రీధర్, జాన్ పాల్గొన్నారు.

## క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన
# హామీలను అమలు చేయాలి

**తెలంగాణ క్రిస్టియన్ జెఎసి డిమాండ్**

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లక్షలాది మంది క్రైస్తవులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు మొండి చేయ్యి చూపించిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ క్రిస్టియన్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ పాస్టర్ జిలుకర రవికుమార్ కోరారు. జెఎసి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని క్రైస్తవుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని, ప్రతి జిల్లాలో క్రిస్టియన్ భవన్‌ను నిర్మించాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న క్రైస్తవులకు ఇంటి స్థలంతోపాటు నిర్మాణానికి రుణం ఇవ్వాలని, పాస్టర్లకు ప్రభుత్వమే ప్రతి నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో బిఎస్‌ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ఆల్ ఇండియా రెడియో మాజీ డైరెక్టర్ నల్లూరి బాబురావు, ఐపిఎస్ అధికారి కూచిపూడి బాబురావు, మేకల సారయ్య పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది

**కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్**


అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా)ను స్థానిక నాయకులు, ప్రజనలతో కలిసి సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తామని తెలిపారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా)లో చేపట్టాల్సిన సుందరీకరణ పనులను ఇరిగేషన్ అధికారులతో, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ భానుప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గఫూర్, డివిజన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు


మల్లు రవి,రాష్ట్ర ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారులు హార్కర్ వేణు గోపాల్‌రావు కలసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్

చార్మినార్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి,రాష్ట్ర ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారులు హార్కర్ వేణు గోపాల్ రావును చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి

**కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి**

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : బి.ఆర్.అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్‌రెడ్డి హామి ఇచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటకు చెందిన అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు సోమవారం సతీష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్వర్గీయ సీఎల్పీ నేత పి. జనార్ధన్‌రెడ్డి హయాంలో మా బస్తీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకునిగా మీరు తిరిగి సేవలందిస్తారని ఆశిస్తూ మా అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలువెత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అమ్మవారి గుడికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ గ్రిల్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర జ్యోతి అసోసియేషన్ కమిటీ సభ్యులు పి.కృష్ణ, కరక దాయయ్య, సాయి, కె.నర్సింగరావు, జై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ఐదు దశాబ్దాల కల సాకారమైంది

**బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్**

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ఐదు దశాబ్దాల కల సాకారమైందని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్ అన్నారు. అయోధ్య రామమందిర దర్శనం కోసం కేంద్రంలో మోదీ ప్రభుత్వం శ్రీరామభక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఆస్తా ట్రైన్-2024' సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన రైలులో గాంధీనగర్ డివిజన్ నుంచి పెద్దఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, రామభక్తులు తరలివెళ్లారు.


అయోధ్యలో ఈనెల 20 నుంచి అన్నదాన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరిస్తున్న బాస్ ప్రతినిధులు

# హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే గాంధీ



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో హనుమాన్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను గాంధీ శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఏ చిన్న సమస్య వచ్చిన కార్పోరేటర్ దృష్టికి కానీ, తన దృష్టికి కానీ తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలని, ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు ఎం.విఠల్, ప్రధాన కార్యదర్శి బి.విఠల్, కోశాధికారి వీరేశం, ఎల్లంనాయుడు, నర్సింహులు, ఎర్రన్న, రాము, టైల్స్ శ్రీను, కాశిమ్ యాదవ్, మల్లేష్ యాదవ్, జోగరావు, లోహిత్, అప్పారావు, పరమేష్‌గౌడ్, తిమ్మప్ప, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# 55 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కార్పోరేటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమ్‌నగర్‌లో 55 లక్షల రూపాయలతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌నగర్ పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలతో కలిసి అక్కడ ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు దుర్గ, రమేష్, భాస్కర్, పార్టీ నాయకులు జాఫర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు


నగర మేయర్,మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న బజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అప్జల్‌గంజ్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త: ఫీల్‌ఖానాలోని చారిత్రాత్మకమైన మహాదేవ్ టెంపుల్‌లో స్థలంలో అక్రమ కట్టడాలను కూల్చివేయాలని న్యాయ స్థానం నగర మున్సిపల్ శాఖను ఆదేశించిన్నప్పటికి సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్త ఆరోపించారు.ఈమేరకు సోమవారం ప్రజావాణిలో మేయర్ గద్వాల విజయలక్ష్మి,నగర మున్సిపల్ కమీషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.పరిశీలించి దేవాదాయధర్మాదాయశాఖకు సంబందించిన స్థలంలో అక్రమ కట్టడాలన కూల్చివేస్తామని చెప్పినట్లు ఆయన తెలిపారు.

# కళలను, సంప్రదాయాలను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

**విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి**



నృత్యకళాకారులను సత్కరిస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కళలను, సంప్రదాయాలు అంశాల విషయంలో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి అన్నారు. సోమవారం నుంచి ఐదు రోజుల పాటు త్యాగరాయ గాన సభ నిర్వహణలో విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ శేషశయనారెడ్డి మాట్లాడుతూ ప్రతిభ అనేది ప్రతి ఒక్కరిలో ఉంటుందని,ఆ ప్రతిభను చూపించుకోవడానికి అవకాశాలు లభించాలని, ఇటువంటి వేదికలను ఉపయోగించుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందన్నారు. కళామతల్లి ముద్దుబిడ్డ డాక్టర్‌కె.వి.రమణాచారి అని అన్నారు. దేశంలో రిటైర్ అయిన తర్వాత కూడా విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదిన వేడుకలను కొన్ని సంవత్సరాల పాటు సాంస్కృతిక సంస్థలు నిర్వహించడం, ఇంత పెద్దఎత్తున గౌరవ, మర్యాదలు పొందడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాట్యగురువు తులసీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

# ఉత్తమ కార్మికులకు ప్రశంసా పత్రాలు



మెరుగ్గా పని చేసిన శానిటేషన్ కార్మికులకు ప్రశంషా పత్రాలు అందజేస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

నార్సింగి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో మెరుగ్గా పని చేసిన పారిశుద్య కార్మికులకు చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ ప్రశంషా పత్రాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ, వాన, చలిలను లెక్క చేయకుండా కార్మికులు శ్రమిస్తుండడం వల్లనే ప్రజలు సమస్యలు లేకుండా ఉంటున్నారన్నారు. రెండు రోజులు చెత్తను ఎత్తకున్నా, కరెంటు, నీరు సరఫరా చేయకున్నా ప్రజలు అల్లాడిపోతారన్నారు. అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో అంకిత భావంతో పని చేస్తున్న పారిశుద్య కార్మికులు రవి, రాజు, నరేందర్, మహేందర్‌లకు ఉత్తమ కార్మికులుగా గుర్తించామన్నారు. పని చేసిన వారిని అభినందించడం, పని చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఫల్గుణ్ కుమార్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమే
# కుత్బుల్లాపూర్‌లో గెలుపు: కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ కృతజ్ఞతాయాత్రలో ప్రసంగిస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం చేసిన సేవకు నిలువెత్తు నిదర్శనంగా రాష్ట్రంగర్వించ దగ్గ మెజార్టీతో గెలిపించి ప్రజలరుణం తీర్చుకోలేనిదని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మానిక్యనగర్, మధుసూధన్‌రెడ్డినగర్, ద్వారకానగర్, కాలనీలలో స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్‌తో కలిసి పర్యటించి ధన్యవాదాలు తెలిపారు. గత పదేళ్లుగా ప్రజాప్రతినిధిగా సేవలు అందించిన తనను తిరిగి మూడవసారి ఎన్నికచేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమమే కృతజ్ఞతయాత్ర ఉద్దేశమన్నారు. మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంఎల్ఎ వివేకానంద్ ప్రత్యేకశ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. సమావేశంలో మానిక్యనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బి.మహేశ్, కార్యనిర్వాహక అధ్యక్షులురాజేశ్, ఉపాధ్యక్షులు మధు, నాగరాజు, ప్రధానకార్యదర్శి ఎం.డి. ఖలీల్‌బాషా, నాయకులు రామేశ్వర్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవాలయ కమిటీ నిర్వాహకులు వెంకటేశ్‌గుప్తా, సురేశ్, బాల్‌రాజ్, నారాయణరెడ్డి, దామెదర్‌రెడ్డి పాల్గొనగా, మధుసూధన్‌రెడ్డినగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.నాగన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మధు, నాయకులు కుమారస్వామి, రఘుమారెడ్డి,ఎన్‌విఎస్ మోహన్‌కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ద్వారకానగర్ అధ్యక్షులు శ్రీనాథ్, నాయకులు సాయిలు, అంజిరెడ్డి, జంగయ్య, మల్లేశ్‌యాదవ్, కళ్ళెం శ్రీనివాస్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మా, మల్లారెడ్డి, నార్లకంటి బాలయ్య, అక్బర్, ఆంజనేయులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, కిశోర్‌చారి, సురేందర్‌రెడ్డి, నజీర్, వెంకటేశ్, అజయ్, రాజు, రమణారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సిబ్బందిని
# బదిలీ చేయడం సంచలన నిర్ణయం

**కుమార్‌చౌదరి యాదవ్ ప్రకటన**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని మొత్తం సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బదిలీ చేయడం సంచలనాత్మకమైన నిర్ణయమని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ హర్షం వ్యక్తం చేశారు. కమిషనర్‌కు మద్దతుగా ఆయన చిత్రపటానికి పంజాగుట్ట చౌరస్తాలో కుమార్‌చౌదరియాదవ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో సిఐ, ఎస్‌లు, మొత్తం 85 మంది సిబ్బందిని బదిలీ చేసిన నిర్ణయిం చరిత్రలో ఎన్నడు జరగలేదన్నారు. ఈ నిర్ణయింతో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని, న్యాయం, ధర్మం, రాజ్యాంగ విలువలు కాపా డపడతాయన్న అశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పాలాభిషేకం కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీశైలంయాదవ్, కమ లేష్, మండడి శ్రీనివాస్‌రెడ్డి, గోపాలకృష్ణచౌదరి పాల్గొన్నారు.

## నేడు పుట్టి యాదగిరి ముదిరాజ్‌కు
# 'సేవా రత్న' అవార్డు ప్రదానం

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో బిఆర్ఎస్ నేత కెసిఆర్, పార్లమెంట్ సభ్యుడు ఆలే నరే ంద్రతో కలిసి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన, పలు కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేసిన ప్రజా సేవకుడు పుట్టి యాదగిరి ముదిరాజ్‌కు 'సేవా రత్న' అవార్డు ఎంపికైనారు. ప్రస్తుతం తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘానికి అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుట్టి యాదగిరి ముదిరాజ్ చేసిన ఆనేక సేవలకు ఈ అవార్డును మంగళవారం సాయంత్రం రవీంద్రభారతిలో పలువురు ప్రముఖుల సమక్షంలో ప్రదానం చేయనున్నామని పినాకిని మీడియా సిఈవొ వంశీశాస్త్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పుట్టి యాదగిరి ముదిరాజ్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలు సంఘాల నాయకులు, ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా సల్లా సౌజన్య దరఖాస్తు

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వానికి జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సల్లా సౌజన్య దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు గాంధీభవన్‌లో దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను విద్యార్థి దశలో ఎన్ఎస్‌యుఐలో కీలక నాయకురాలి గా పనిచేశానని, మూడు సార్లు ఎన్ఎస్‌యుఐ నేషనల్ డెలిగేట్‌గా ఎన్నికై రెండు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా గోవా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్ఎస్‌యుఐ ఇన్‌చార్జిగా పనిచేయడం జరిగిందన్నారు.



కందుకూరు అర్డీఓ సూరజ్‌కుమార్‌కు సమ్మెనోటీసు ఇచ్చిన మండల సిఐటీయు నాయకులు

## కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెనోటీసు ఇచ్చిన సిఐటీయు కార్మికులు

**కందుకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కార్మికుల న్యాయమైన డిమండ్ సాదనకోసం కేంద్రకమిటీ పిలుపు మేరకు ఈ నెల 16 వతేదీనాడు కార్మికులంతా సమ్మెకు దిగడం జరుగుతుందని తెలుపుతు మండల సిఐటీయు ప్రతినిదులు అర్డీఓ సూరజ్‌కుమార్. ఎంఇఓ మనోహర్‌లకు సోమవారం సమ్మెనోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్, నాయకులు అండేకార్ కిషన్‌జీలు మాట్లాడుతు కార్మికులు పోరాడి సాదించుకున్న 8 గంటల సమయానికి బదులుగా కార్మికులచేత 12 గంటల సమయన పనిచేయించుకోవడం దుర్మార్గమన్నారు. అదేవిదంగా కార్మికులకు పనికి తగిన వేతనం అందించడం లేదని ముఖ్యంగా మద్యాహ్న బోజ న కార్మికులకు సకాలంలో జీతబత్యాలు, నెలనెల రావలసిన బిల్లులు నెలలు గడుస్తున్న అందించడం లేదని ఉద్యోగ బద్రత లేదన్నారు. పెరిగిన దరలకు అనుగునంగా విద్యార్థులకు అందిచే అహరపదా ర్థాలకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఇలా ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న మద్యాహ్నబోజనకార్మికుల, అశావర్కర్ల, అంగన్‌వాడీ వర్కర్ల, పంచాయతీ కార్మికులు, ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మి కల హక్కుల డిమాండ్ల సాదనకోసం ప్రభుత్వానికి సమ్మెనోటీసు ఇవ్వ డం జరుగుతుందని సిఐటీయు అద్వర్యంలో ఈ నెల 16 నిర్వ హించ తలపెట్టిన బంద్ కు కార్మికులంతా అండగా నిలిచి పాలకుల కల్లు తెరిచేలా సంఘటితంగా కలిసి సత్తాను చాటాలని పిలుపు నిచ్చా రు.ఈ కార్యక్రమంలో నాయకులు కె శ్రీనివాస్, అశ్విని, అండాలు, కళమ్మ, సుజాత, మంగ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో సమ్మె నోటీసు అందజేత



సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 5,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సినియర్ అసిస్టేంట్ షబ్బీర్ ఖాన్‌కు సమ్మె నోటీసును తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకెఎంయు జిల్లా ప్రాధాన కార్యదర్శి బుద్దుల జంగయ్యలు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన దేశ వ్యాప్తంగ ఉన్న జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిసారు. సమ్మెలో అంగన్‌వాడి, ఉపాధి హామీ కూలీలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ కార్మికులు, మద్యాహ్నా బోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు తప్పని సరిగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మండల అధ్యక్షుడు చిన్నయ్య, గ్రామ పంచాయితీ కార్మికులు పాపయ్య, జంగయ్య, రత్నయ్య, కుమార్, అంజయ్య, రమేష్, ఈదమ్మ, లక్ష్మమ్మ, యాదమ్మ, శాంతమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

### పదవి విరమణ చేసిన సర్పంచ్,వార్డు మెంబర్సుకు సన్మానం



సర్పంచ్,ఉప సర్పంచ్‌లను సన్మానిస్తున్న గ్రామస్తులు

**చౌడాపూర్ ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** ఐదు సంవత్సరాలుగా సర్పంచ్, వార్డు మెంబర్లుగా విధులు నిర్వర్తించి,పదవీ విరమణ పొందిన చాకల్‌పల్లి గ్రామ సర్పంచ్ రాములమ్మ శేఖర్,వార్డు మెంబర్లను గ్రామస్తులు సన్మానించి పదవి విరమణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాములమ్మ శేఖర్ మాట్లాడుతూ...ఐదు సంవత్సరాల నుండి సర్పంచ్ పదవితో గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.వార్డు సభ్యులు జంగయ్య,ఉప సర్పంచ్ ,చెన్నయ్య,వెంకట్రాములు, లక్ష్మమ్మ, చెంద్రమ్మ,కిష్టమ్మలను గ్రామస్తులు ,నాయకులు సన్మానించారు.

## రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

**తాండూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** కరోనా మహమ్మారి సమయం లో రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించాలని తాండూరుకు పలువురు సామాజిక కార్యకర్తలు, నాయకులు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. తాండూర ప్రాంతానికి చెందిన మహమ్మద్ ముస్తఫా రిజ్వాన్, నిరంజన్, ఇమ్రాన్, నవీన్, విజయేందర్ తదితరులు సోమవారం ఓ ప్రకటనలో కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించాలని, ప్యాసింజర్ రైలును ప్రయాణికుల సౌకర్యార్థం తాండూరు నుండి హైదరాబాద్‌కు రెండు సార్లు నడపాలని కోరారు. ప్రతి రోజు తాండూరు నుండి సుమారు 5వేల మంది ప్రయాణికులు వివిద అవసరాల నిమిత్తం హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఉదయం సమయంలో ప్యాసింజర్ రైలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగిలు సరిపోకపోవడంతో రిజర్వేషన్ బోగీలలో ప్రయాణిస్తున్నారని, దీంతో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఇబబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలపై సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందిచనున్నట్లు తెలిపారు.

### పదవీ కాలం ముగిసిన పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్ గడువు ముగిసిన పంచాయతీ పాలకవర్గ సభ్యులను సోమవారం కార్యదర్శి సునీత శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సునీత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ ఏనుగు కావేరి ఆధ్వ ర్యంలో పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. సన్మాన కార్యక్రమంలో సన్మానం పొందిన మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, మాజీ సభ్యులు కే. వీరేశం, బొడిగె శ్రీనివాస్ గౌడ్, మల్లేశ్, అనురాధ, రవి నాయక్, కుశలవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ నారాపల్లిలో దాదాపు 12 లక్షల 20 వేలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పరిశీలించారు. నారపల్లి గణేశ్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు చైర్మన్ తెలిపారు. అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయల కల్పన కొరకు కృషి చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన వారిలో చైర్మన్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఏఈ. నరేశ్, నాయకులు నర్సింహ తదితరులున్నారు.



ఆమనగల్లులో వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశవర్కర్లు

## ఫిబ్రవరి 16న భారత్‌బంద్‌కు ఆశవర్కర్ల మద్దతు

**ఆమనగల్లు, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయకూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న భారత్ బంద్, ఒకరోజు సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమనగల్లు మండల ఆశ వర్కర్ల యూనియర్ తెలిపింది. కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొంటున్నట్లు తెలుపుతూ సోమవారం సీఐటీయు నాయకులు పి. శివశంకర్, జిల్లా నాయకులు పెంటయ్య సమక్షంలో ఆమనగల్లు ఆశవర్కర్ల సంఘం అధ్యక్షురాలు బీబీ షేక్ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్‌కు రాత పూర్వకమైన నోటీసు పత్రాన్ని అందజేశారు. ఈసంధర్భంగా ఆశవర్కర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి16న జరిగే గ్రామీణ భారత్, కార్మికుల సమ్మెకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని చాలా రోజుల నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కార్మిక చట్టం ప్రకారం ఆశవర్కర్లకు కనీస వేతనం రూ. 26వేలు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. సమ్మెరోజు విధులను బహిష్కరించి నిరసన చేపడుతామని చెప్పారు. సల్మా, మంజుల, అనిత, నిర్మల, అలివేలు, విజయ, నహీమా, అమృత, చంద్రకళ, రోహిణి, వసంత, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## వేదిక్‌మ్యాథ్స్, అబాకస్‌లలో లిటిల్‌స్కాలర్స్ ప్రతిభ




విజేతలను సన్మానిస్తున్న యాజమాన్యం, ఉపాధ్యాయబృందం

**ఆమనగల్లు, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** డివిజినల్ స్థాయిలో జరిగిన వేదిక్‌మ్యాథ్స్, అబాకస్ పోటీలలో ఆమనగల్లు పట్టణానికి చెందిన లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ చాటారు. మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన డివిజన్ స్థాయి పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన 750 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈపోటీలో లిటిల్‌స్కాలర్స్ టెక్నో స్కూల్‌కు చెందిన ఎం. ఐశ్వర్యరెడ్డి వేదిక్ మ్యాథ్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే అబా కస్‌స్టార్ జూనియర్ విభాగంలో పి. స్నేహలత, లక్ష్మీప్రియలు ద్వితీయ స్థానంలో నిలిచారు. డివిజన్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చాటి పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ఆవరణలో వారి ప్రతిభను ప్రశంసిస్తూ పాఠశాల చైర్మన్ చుక్కా అల్లాజీగౌడ్ ఆధ్వర్యంలో యాజమాన్యం డైరెక్టర్ చుక్కా సావిత్రిగౌడ్, కరస్పాండెంట్ జిల్లెల సుజాత, అకాడమిక్ అడ్వయిజర్ సుదర్శన్‌రెడ్డి ఉపాధ్యాయ బృందం శ్వేత, హైమావతి, రాధిక, గీత, స్వాతి, చలం, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, శ్రీజన్య, మమత, తేజ, నందిని సమక్షంలో విజేతలను ఘనంగా సన్మానించి అభినందించారు.

## పాలమూరు న్యాయ యాత్రకు ప్రజల బ్రహ్మారథం

### టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



యాత్రలో పాల్గొని చల్లాతో కలిసి నడుస్తున్న ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి05, ప్రభాతవార్త:** దేశ సమాగ్రాభివృద్ధికి విఘాతం కల్గిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగెత్తిపోయారని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అస్థిరతకు కారణమవుతున్న నరేంద్రమోడీ పాలనను చీత్కరించుకుంటున్న ప్రజలు ఎన్డీఏ పాలనకుచరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారని ఆరోపించారు. కాంగ్రేస్ పార్టీ పట్ల దేశంలో సానుకూల పవనాలు బలపడుతున్నాయని, రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్‌జోడో న్యాయయాత్రకు అన్ని రాష్ట్రాలలో విశేష స్పందనకు అది నిదర్శనమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌జోడోయాత్రకు స్ఫూర్తితో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూర్ న్యాయ యాత్రకు అన్ని ప్రాంతాలలో ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని ఆయిళ్ళ ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రేస్ హయాంలోనే ఉమ్మడి పాలమూరు అభివృద్ధి పథంలో పయనించిందని, పలు ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు. సోమవారం ఐదవరోజు పాలమూర్ న్యాయయాత్ర లో కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రేస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల స్కీంలో రెండు పథకాలు ప్రజాధరణను పొందాయని, త్వరలోనే మరో రెండు పథకాల అమలుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలిపిందని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, జహంగీర్‌బాబా, చేగూరు వెంకటేశ్, గురిగళ్ళ లక్ష్మయ్య, హీరాసింగ్, కేతావత్ తులసీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీ పరీక్షలో చైతన్య విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన పాఠశాల యాజమాన్యం



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

**తాండూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** జాతీయ స్థాయి క్యాట్ పోటీ పరీక్షలో తాండూరులోని శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఇటీవల జరిగిన క్యాట్(నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) ఒలంపియాడ్ పరీక్షలో పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 16మంది జాతీయ స్థాయిలో సత్తాచాటి బహుమతులు గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ తెలిపారు. వివిద విభాగాలలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలో మ్యాథ్స్ విభాగంలో 8మంది, ఫిజిక్స్ విభాగంలో 5మంది, కెమిస్ట్రి విభాగంలో ముగ్గరు విద్యార్థులు ప్రతిభను చాటి నగదు బహుమతులతో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లను అందుకున్నట్లు వివరించారు. నగదు బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు తరుణ్‌కుమార్, ప్రియాన్ష కుమార్, యతీష్ నాయక్‌లను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజీఎం వెంకట్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్ వీరస్వామి, జావేద్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శివరాం, సిబ్యాచ్ ఇంచార్జ్ అనన్య, ఉపాధ్యాయులు ఇర్ఫానా, అశ్విని, విజయలక్ష్మి, శ్రీనివాస్, విజయ్, సంయుక్త, సంగీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహడ్‌లో సోమవారం స్థానిక ఎస్ఐ సక్రం ఆద్వర్యంలో గంజాయి పట్టుకున్నారు. లాల్‌పహడ్ చౌరస్తాలో అనుమానస్పదంగ కనిపించిన ఓ వ్యక్తిని విచారించగ అతని వద్ద 440 గ్రాముల గంజాయి ఉన్నట్లు గురించారు. ఆ వ్యక్తి పేరు విశాల్ పటేల్ వయస్సు 19సంవత్సరాలు, దేవర గ్రామం, సాహెపూర్ మండలం, రీవా జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగ గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మెరకు నిందుతున్ని కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన వివరించారు.



పూడూరు మండలం చెన్‌గోముల్‌లో బ్యాటింగ్‌చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ పెంటయ్య తదితరులు

## గ్రామీణ ప్రాంతాలనుండే దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ..

**పూడూరు. ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఆటలలో గ్రామీణ ప్రాంతాలనుండే దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల పెంటన్న అద్వర్యంలో నిర్వహిస్తున్న చెన్‌గోముల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల నుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహిం చిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని, ఓడినవారు నిరాశకు గురికాకూడదని,నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని మాజీ సర్పంచ్ పెంటన్న తెలియజేశారు.ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారూఢ్యంతో పాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.అనంతరం ఎమ్మెల్యేతోపాటు,టోర్నమెంట్ నిర్వాహ కులు పెంటయ్యలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజా ఎంపిపి భగవాన్ దాస్, మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు సురేందర్ ముదిరాజ్, కండ్లపల్లి శ్రీనివాస్, అజీం పటేల్, సుధాకర్‌గౌడ్, వీరేష్, బాలమణి, క్రిష్ణ, నర్సింలు, పలు గ్రామల ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్ విజయవంతం చేయాలి



గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

**యాచారం ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న చేపట్టడుతున్న గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని సింగారం అయ్యాగారి గూడెం గ్రామాల్లో ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య మాటాడుతూ....బిజెపి అధికారంలోకి వచ్చాక ధరలు పెరిగి పేదలు బతికే పరిస్థి లేకుండా పోయిందని కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 16 గ్రామీణ బందు నిర్వహిస్తున్నమని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు జంగయ్య గోపాల్ కృష్ణ,వెంకటేష్,శ్రీరాములు,జంగయ్య,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డిసిఎం ఢీ ..వ్యక్తి మృతి

**యాచారం ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** టిఎస్ ఆర్టీసీ బస్సు డిసిఎం ఢికొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.సిఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం...యాచారం మండలం పరిధిలోని సాగర్‌పై గునుగల్ రిజర్వేద సమీపంలో టిఎస్ 07 యుకే 4885 నెంబర్ గల ఆర్టీసి బస్సు ను మాల్ వైపు వెళ్లుతున్న డిసిఎం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఢికొట్టడంతో ప్రమాదం జరిగింది.బసుస్సులో ప్రయాణిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా కిసనపల్లి గ్రామానికి చెందిన దానయ్య (37) తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## యాచారం ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**యాచారం ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** యాచారం కేంద్రంలో సాగర్ రహదారిలో ఉన్న హజ్రత్ సయ్యద్ అబ్బాస్ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి.దర్గా నిర్వాహకులు దర్శనం కోసం వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పిస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉర్సు ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తిశ్రద్ధలతో భక్తులు కుటుంబ సమేతంగా దర్గాను దర్శించుకున్నారు.ఉర్సు ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలి అంత్యక్రియలకు ఆర్థికసాయం

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 05,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న బోడి మల్కమ్మ (48) అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో తోటి కార్మికులు,పంచాయితీ సెక్రటరీలు,మండల నాయకులు సోమవారం రోజు ఆమె మృతికి సంతాపం తెలిపారు.అదేవిధంగా పారిశుధ్య కార్మికులు అందరు కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు 10,000రూ పాయలు ఆర్థిక సాహాయం అందించారు.దౌల్తాబాద్ మండల సెక్రటరీ గోపాల్‌నాయక్ సొంతంగా 5,000రూపాయలు,దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ శిరీషరమేష్ 5,000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.మొత్తం ఇట్టి రూపాయలు అంత్యక్రియల కర్చుల కోసం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికుల మండల అధ్యక్షులు కుర్మనీ సాయిలు,రాములు, సాయిదాస్,మల్కప్ప, శంకరప్ప,పకిరప్ప,దస్తప్ప,సాయప్ప,సాయమ్మ,తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న పంచాయితీ సెక్రటరి గోపాల్‌నాయక్



వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

## ప్రతి విద్యార్థి ఉత్తమ వ్యక్తితం కలిగిన పౌరులుగా ఎదగాలి

### మోటివేట్ స్పీకర్ రంజిత్ మరియు శ్రీరామ్

**మొహినాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా ఎదగాలిప్రతి విద్యార్థి ఉత్తమ వ్యక్తిగత్వం కలిగినట్లు వంటి పౌరులుగా ఎదగాలని మోటివేట్ స్పీకర్ రంజిత్ మరియు శ్రీరా మ్ అన్నారు. సోమవారం టిఎస్‌డబ్ల్యు ఆర్ఎస్,జేసి చేవెళ్లలో పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులతో పరీక్షలపై భయ తొలగించడాని కి ఆదేవిధంగా మంచి మార్కులు సాధించడానికి టిఎస్‌డబ్ల్యుఆర్, జేసి ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించినటు వంటి వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన రంజిత్ దాసరి శ్రీరామ్‌లు మా ట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ఆశయం ఉండాలని ఆ ఆశయ సాధనకు చదువు వజ్రాయుధం వంటిందని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. సాధించడానికి పంచ సూత్రాలు వివరించారు. అదేవిధంగా ఎవరో మార్చాలని కాకుండా ఎవరికీ వారుతనను తాను మార్చుకునే విధంగా గురువులు చెప్పనటువంటి విషయాలను క్షుణ్ణం గా అర్థం చేసుకుంటు, సందేహాలను మోహమాటం లేకుండా నివృత్తి చేసుకుని ఆకలింపు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే అబ్దుల్ కలాం డాబిఆర్ అంబే ద్కర్ లాంటి మహానీయుల యొక్క జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగా లని అన్నారు. ప్రిన్సిపాల్ రమాదేవి, రంజి త్‌శ్రీరామ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సంపూర్ణ ఆరోగ్య కోసం మొక్కలు నాటుదాం

### మేకగూడ కాంగ్రెస్ యువ నాయకుడు బండారు రాజు ముదిరాజ్



మొక్కలు నాటుతున్న బండారు రాజు ముదిరాజ్

**నందిగామ, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రాణవాయువు నిచ్చే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మేకగూడ కాంగ్రెస్ యువనాయకుడు బండారు రాజు ముదిరాజ్ పిలుపినిచ్చారు. సోమవారం నందిగామ మండలం మేకగూడ గ్రామంలోని సాహిత్య వెంచర్ 10శాతం గ్రామపంచాయతీ భూమిలో మునైటెడ్ వేఅప్ హైదరాబాద్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞనంలా చేపట్టారు. ఈకార్యక్రమంలో మధుమతి కాలే ప్రాజెక్ట్ మేనేజర్ సాయికిరణ్ దీపక్ అరుణ్ కుమార్ మైక్రోసాఫ్ట్ శ్రీ చందన, హరి దామోదర్‌రెడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచుల చేసిన కృషి అభినందనీయం

### చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా వెల్లడి

**చేవెళ్ల ఫిబ్రవరి 5,ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధికి సర్పంచుల చేసిన కృషి అభినందనీయమని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా అన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో విడ్కోలు సమావేశం నిర్వహించారు.చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం స్పెషల్ అధికారిగా చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన పాలకవర్గం సేవలను కోనియాడారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడం అదృష్టమన్నారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ మాట్లాడుతూ రాజకీయ జీవతంను ప్రసాదించిన చేవెళ్ల ప్రజలను మరువలేనని, ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, గ్రామ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గంను సన్మానించిన చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా

# ఆటో బోల్తా ..ముగ్గురికి తీవ్ర గాయాలు



తీవ్ర గాయాలతో పడిఉన్న కిష్టయ్య

## అంబులెన్స్ అందుబాటులో లేక వృద్ధుడు మృత్యువాత ప్రమాదాలకు అడ్డగా మారిన బీజాపూర్ రహదారి

**మొహినాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** ఆటో బోల్తా పడి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వృద్ధుడికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలి స్తుండగా మృతి చెందిన సంఘటన మొహినాబాద్ మండల పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మొహినాబాద్ మండలం లోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనుముని కిష్టయ్య (65), కూతురు పద్మమ్మ (60), గొడుగు కిష్టమ్మ (50), అస్మా (25) తదితరులు సోమ వారం మొహినాబాద్‌లో సంత (మార్కెట్) ఉండడంతో గ్రామం నుంచి మార్కెట్‌కు ప్యాసింజర్ ఆటో వెళ్తుండగా అప్పరెడ్డిగూడ రెవెన్యూ సమీ పంలో గ్రీన్‌ఫీల్డ్ రిసార్ట్ సమీపంలో ఆటో బోల్తాపడింది. దీంతో ఆటో ఉన్న ముగ్గురి తీవ్రగాయాలు ఆయ్యాయి. కిష్టయ్య కాళ్లు చేతులు విరిగి తీవ్రగా యాలతో పరిస్థితి విషమంగా ఉండడంతో అబులెన్స్‌కు ఫోన్ చేయగా అదుబాటులోకి రాకపోగా గంటలేటుగా రావడంతో క్షతగాత్రులను అంబు లెన్స్‌లో నగరంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో కిష్టయ్య మృతి చెందాడు. ఆటో డ్రైవర్‌కు మాత్రం ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నారు. మిగతా వారి పరిస్థితి కూడా విషయంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. అంబులెన్స్ సరైన సమయంలో అందుబాటులో ఉండి ఉంటే వృద్ధుడి ప్రాణం పోయేదికాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ 2024- 25వ ఆర్థిక సంవత్సరానికి గాను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా వార్డు కౌన్సిలర్లు చొరవ చూపించాలని, ప్రజల కు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని సూచించారు. అనం తరం మున్సిపల్ కమీషనర్, ఛైర్మన్‌లు 2024-25వ ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాధించడంతో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఏకగ్రీవంగా ఆమోదించారు.

### వార్షిక బడ్జెట్ వివరాలు..

ప్రారంభ నిల్వ, ప్రభుత్వ గ్రాంట్లు కలుపుకొని అంచనా మొత్తం ఆదాయం రూ.2637.31 లక్షలు, మొత్తం వ్యయం అంచనా రూ.2579.90లక్షలు గాను, ముగింపు నిల్వ (మిగులు) రూ.57.41 లక్షలుగా, సొంత రెవెన్యూ (487.35+1532.96) ప్రారంభ నిల్వ కలుపుకొని రూ. 2020.31 లక్షలుగా ఉన్నాయి. అదేవిధ:గా సొంత రెవెన్యూ వ్యయం (పారిశుద్ధ్య, నిర్వహణ, పవర్ ఛార్జీలు, గ్రీన్ బడ్జెట్ 1/3 వెనుకబడిన ప్రాంతాలు , పరస్పర విలీన ప్రాంతాలు, ప్రజా సౌకర్యాలు, వార్డుల వారిగా ఖర్చులు, జీతాలు కలిపి రూ.1962.90 లక్షలుగా, గ్రాంట్స్ ఆధాయం రూ.617.00లక్షలు, గ్రాంట్స్ వ్యయం రూ.617.00గా బడ్జెట్‌ను అంచన వేయడంతో కౌన్సిల్ మెంబర్లు అందరు ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహారాష్ట్ర వాసులు అరెస్టు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** గంజాయిని తరలిస్తున్న ఇద్దరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తులను శంకర్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 31 కిలోల 300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 4 సాయంత్రం ఇద్దరు వ్యక్తులు విశాఖపట్నం నుంచి శంకర్‌పల్లికి గంజాయిని తరలిస్తున్నారని సమాచారం అందడంతో శంకర్‌పల్లి చౌరస్తాలో కాపు కాచి ఒక ఆడ, ఒక మగ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో వారి వద్ద గంజాయిని గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారు శ్యామ్ వైద్యనాథ్ గైక్వాడ్ (36), కౌస భాయ్ సోగేవాడు (55) కాగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. అరెస్టు అయిన ఇద్దరు మహారాష్ట్రలోని పర్బని జిల్లా గంగా కేడ్ గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**తహసీల్ధార్ కృష్ణ**



చేవెళ్ల పంచాయతీ పాలకవర్గంకు వీడ్కోలు సమావేశంలో సన్మానిస్తున్న దృశ్యం

**చేవెళ్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని తహసీల్దార్ కృష్ణ అన్నారు. ఐదేళ్ల పాటు చేవెళ్ల గ్రామ ప్రజల అండదండలతో గ్రామాభివృద్ధికి సహకరించిన చేవెళ్ల పాల కవర్గం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం చేవెళ్ల గ్రామ పంచాయతీలో కార్యాలయంలో వీడ్కోలు పలికారు. చేవెళ్ల సర్పంచ్, వార్డు సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులు మాట్లాడు తూ...తమకు రాజకీయ జీవితం ఇచ్చి గత ఐదేళ్ల క్రితం చేవెళ్ల సర్పంచ్‌గా, వార్డు సభ్యులుగా గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఏమిచ్చిన మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. చేవెళ్ల గ్రామ ప్రజలకు జీవితాంతం అండగా ఉంటామని అన్నారు. ఐదేళ్ల సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలంలో గ్రామస్తుల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పదవులు ఉన్న లేకున్న ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, అంగన్‌వాడి టీచర్, ఆశావర్కర్లు తదితరులున్నారు.

**ఈ నెల 7న మాత రమాబాయి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**

**చేవెళ్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఈ నెల 7న మాత రమాబాయి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, అంబేద్కర్ సంఘం చేవెళ్ల అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్‌లుం అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో జయంతి, సదస్సు కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బారత రాజ్యాంగ నిర్మాతా బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతి పోరాటంలో మాత రమాబాయి అంబేద్కర్ త్యాగం ఉన్నదని గుర్తుచేశారు. ఒకవైపు కుటుంబ బాధ్యతల్ని నిర్వహిస్తూ మరోవైపు అంబేద్కర్ ఉన్నత విద్యాకోసం, వారి పోరాటానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాలల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, వినోద్, శ్రీనివాస్, సత్యనారాయణ, గణేష్, గోపాల్, ఆనంద్ ఉన్నారు.

## క్రిటికల్ కేర్ బ్లాక్ ఆసుపత్రి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

**వికారాబాద్,ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** క్రిటికల్ కేర్ బ్లాక్ ఆసుపత్రి భవన నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మం జుల భూమి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు రూ.16కోట్ల కేంద్ర, ప్రభుత్వ నిధులతో వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ నగర్ దగ్గర గల పాతన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి అ ఎసంధానిస్తూ 50 పడకలతో నూతనంగా నిర్మించ న్న క్రిటికల్ కేర్ బ్లాక్ ఆసుపత్రి కి భూమి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, మాజీ జెడ్పిటిసి ముత్తాహర్ షరీఫ్, కౌన్సిలర్లు మురళి, వేణుగోపాల్ రెడ్డి, కొండేటి కృష్ణ, కాంగ్రెస్ నాయ కులు వెంకట్‌రెడ్డి, మాలే లక్ష్మణ్, మొముల రాజ్‌కుమార్, హసిబ్, యాదగిరి, ఫరూక్, సరాపు సాయికృష్ణ, మల్లికార్జున్ గౌడ్, చందు, హాస్పటల్ సూపరింటెండెంట్ రామచంద్రయ్య, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ జీవరాజ్ తదితరులు పాల్గొన్నారు.




ఎదులాబాద్‌లో నీటిట్యాంకును ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేకాధికారులు, ఎంపిటిసి సభ్యులు కృషి చేయాలని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ, ఎదులాబాద్, మాదారం గ్రామాల్లో సోమవారం ఆయన ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లా పరిషత్ సాధారణ నిధులు రూ.75 లక్షలతో ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. మర్రిపల్లిగూడలో రూ.12.20 లక్షలతో పలుచోట్ల నిర్మించిన సిమెంట్‌రోడ్లు, ఎదులాబాద్ గ్రామంలో ఆర్‌డబ్ల్యుఎస్ జడ్పీజిఎఫ్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన 90 కెల్ సామర్థ్యం కల్గిన ఉపరితల జలభాండాగారం, రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్‌రోడ్లు, రూ.5 లక్షలతో నిర్మించిన భూగర్భడ్రైనేజీ, రూ.6.67 లక్షలతో పూర్తి చేసిన ఆర్‌ఎఫ్ నిర్వహణ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవాలు గావించారు. ఈసందర్భంగా జడ్పీచైర్మన్, ఎంపిపిలను నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ వై.అరుణ, ప్రత్యేకాధికారులు-ఎంపిఓ బి.నందకిషోర్, బి.బలరామారావు, ఎంపిటిసి సభ్యులు కందుల సరళ, గట్టగళ్ల రవి, కొమ్మిడి శోభారాణి, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇక్బాల్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మిషన్‌భగీరథ డిఈఈ అర్చన, ఇంట్రా ఏఇ శ్యామియెల్, గ్రిడ్ ఏఇ హరిణి, జడ్పీ ఏఇ జగపతి, ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ సర్పంచులు చిలుగూరి మంగమ్మ, సాయిలు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాంమోహన్‌రావు, మాజీ ఉపసర్పంచులు కొమ్మిడి దామోదర్‌రెడ్డి, బాలవెంకటేశ , సహకార సంఘం డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు బొక్క ప్రభాకర్‌రెడ్డి, గాయరు విశ్వనాథం, జవాజి సత్తయ్య, మాజీ వార్డుసభ్యులు బెలె సురేశ్, బింగి యుగంధర్‌గౌడ్, ఏర్పుల వెంకటేశ్, బొక్క జంగారెడ్డి, నాయకులు సామల అమరేందర్, బొంత రాజిరెడ్డి, మేకల కుమార్, కంట్లం ఓంప్రకాష్, మాచర్ల అంజనేయులు, శ్రీకాంత్, మడ్డి రవిగౌడ్, బొక్క సుధాకర్‌రెడ్డి, కందుల రామకృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలెను పరామర్శించిన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



ఎమ్మెల్యే కాలెను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డి

**చేవెళ్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి,సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు పరామర్శించారు. సోమవారం నగరంలోని యశోద ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా చికిత్స తీసుకుంటున్న ఎమ్మెల్యే కాలె యాదయ్యను పరామర్శించారు. అనంతరం ఆరోగ్యం గురించి ఆయనను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## జిల్లా సలహా కమిటీ యూత్ ప్రోగ్రామ్

**మెంబర్‌గా తోకల నరేశ్ నియామకం**



.తూంకుంటకు చెందిన బిజెపి నాయకులు తోకల నరేశ్‌యాదవ్ డిఎసివైపి మెంబర్‌గా నియామకపత్రాన్ని జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్న దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

జిల్లా సలహా కమిటీ యూత్ ప్రోగ్రామ్ (డిఎసివైపి) మెంబర్‌గా తూంకుంట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు తోకల నరేశ్‌యాదవ్ నియమితులయ్యారు. ఎన్‌వైకెఎస్,యూత్,క్రీడల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఆయనను నియమించారు. సోమవారం మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. యువజన కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున ఆయనను కేంద్ర మంత్రి నియమించినట్లు పేర్కొన్నారు. దీనిలో వారితో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. తోకల నరేశ్‌యాదవ్ జిల్లా కమిటీ మెంబర్‌గా నరేశ్‌యాదవ్ నామినేట్ అయినందున బిజెపి నాయకులు సన్మానించి అభినందించారు.

**ఐఎస్‌సిఆర్ 17 వార్షిక సదస్సు**

క్లినికల్ రీసెర్చ్ నిపుణులు సంఘం ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రిసెర్చ్ తమ 17వ వార్షిక సమావేశాన్ని హైదరాబాద్‌లోని హోటల్ నోవా టెల్లో ఫిబ్రవరి 1న ప్రీ కాన్ఫరెన్స్ వరాప్ల మరియు 2,3 తేదీల లో రెండు రోజులపాటు ప్రధాన సమావేశాలు నిర్వహిస్తుంది. మెరుగైన రోగి ఫలితాలకోసం క్లినికల్ రీసెర్చ్‌లో మార్పులు అనే నేపథ్యంతో నిర్వహించే ఈ సదస్సులో 1800 మంది వ్యక్తులతో పాటు 300 మంది ప్రముఖ స్పీకర్లు మరియు క్లినికల్ పరిశోధకులు భారతీయ మరియు గ్లోబల్ ఫార్మాస్యూటికల్ మెడికల్ డివైస్ డయాగ్నోస్టిక్స్ కంపెనీలు రీసెర చ్ ట్రైనీలు తదితరులు ఒక చోట చేసి మార్పు ఆరోగ్య సంరక్షణ భవిష్యత్‌ను రూపొందిస్తారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శుల నియామకం

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** బీజేపీ మెదక్ జిల్లా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శులుగా చిమ్మనమైన శ్రీనివాస్, ఎం.లక్ష్మీనరసింహారెడ్డి, గోడ రాజేందర్‌లను నియమించినట్లు జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం పనిచేస్తున్న నరేంద్ర మోడీని మూడవ సారి ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీని సంస్థాగతంగా బలోపే తం చేయాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎర్రోళ్ల మురళీ యాదవ్, మెదక్ నుంచి పోటీ చేసిన పంజా విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, నల్లాల విజయ్, సీనియర్ నాయకులు వెలముల సిద్ధిరాములు, ముక్క సుధాకర్, సంగసాని సురేష్, రామాయంపేట మండల ఇంచార్జి తీగల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు ప్రభాకర్, రాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, నాయకులు చింతల శేఖర్ పాల్గొన్నారు.

# ఈవిఎం,వివి ప్యాట్ల ఎఫ్ఎల్‌సి నిర్వాహణ పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్ఎల్‌సి నిర్వాహణ పారదర్శకంగ జరగాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. మొదటి స్థాయి పరిశీలనలో జాగ్రత్తగ ఉండాలని ఆయన అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ ఈవిఎం,వివిప్యాట్ల ఎఫ్ఎల్‌సి నిర్వాహణ జరిగింది. కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో వాటి ఫస్ట్ లేవల్ చెక్‌ను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మొదటి విడత తనిఖీలో ఈవిఎంలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ నెల 5నుంచి 14వ తేదీ వరకు పరిశీలన కొనసాగుతుందన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7వరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగ ఈవిఎంల తనిఖీ జరుగుతుందన్నారు. ఈవిఎంలపై ఎలాంటి అనుమానాలకు చోటు లేకుండ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎంల ఎఫ్ఎల్‌సి నిర్వాహణకు 26మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుందన్నారు. నిబంధనలను పాటిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ఉప్పల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి గోడౌన్లను కలెక్టర్ గౌతమ్, ఆయా రాజకీయ పార్టీల వారి ఆధ్వర్యంలో అందులోని ఈవిఎం,వివిప్యాట్లను పరిశీలించారు. జిల్లాలోని కూకట్‌పల్లి, మేడ్చల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్షన్ పిటిషన్లు ఉండటం వల్ల ఆ గోడౌన్లను తెరవలేదని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఈవిఎం,వివిప్యాట్ల ఎఫ్ఎల్‌సి నిర్వాహణతో పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్, డిఆర్ఓ

## ఐదేళ్ల లోపు పిల్లలందరికి ఇంటెన్సీవ్ పోలియో ఇమ్యునైజేషన్ అందించాలి

**డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి,పాల్గొన్న తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఐదేళ్ల లోపు పిల్లలందరికి ఇంటెన్సీవ్ పోలియో ఇమ్యునైజేషన్ కోసం క్యాంపులు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ (డిఎంహెచ్‌ఓలో) కార్యాలయంలో జిల్లా వైద్యఅధికారులతో పాటు సిబ్బందికి మాస్ స్కేల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్‌ను నిర్వహించటానికి సంసిద్ధతను నిర్ధారించటానికి ప్రాధమిక, పట్టణ ఆరోగ్యకేంద్రాల వైద్య అధికారులందరికి డబ్ల్యుహెచ్‌ఓ కన్సల్టెంట్ ద్వారా శిక్షణ్యా కార్యక్రమం డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికి వైద్యం అందించాలని, స్కేల్ ఆఫ్ కవరేజ్‌ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగ బస్‌స్టేషన్లు, ప్రార్థనా స్థలాలు, రైల్వేస్టేషన్లు, సహా అన్ని బహిరంగ ప్రదేశాల్లో విస్తరించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని ప్రాధమిక, ప్రభుత్వ ఆసుపత్రులు,సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులు, లైన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. విద్యాశాఖ, సమగ్రశివు ఆరోగ్యశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా స్వయం సహాయక బృందాలు, నర్సింగ్ కళాశాలల వాలంటీర్లు పోలీయో టీకాల కార్యక్రమంలో నిమగ్నం కావాలన్నారు. వసల జనాభా, సంచార సంఘాలు, నిరాశ్రయుల కవరేజిని విస్తరించటానికి, బూత్‌లేవల్‌లో టీకాలు వేయకుండ తప్పిపోయిన పిల్లలను గుర్తించి టీకాలు వేయటానికి ఇంటింటికి రౌండ్లు నిర్వహించాలని అధికారులను డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి వారిని ఆదేశించారు.

## 128 మందికి కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కుల పంపిణీ



లబ్దిదారులకు కళా ్యణలక్ష్మీ చెక్కులను అందిస్తున్న కడా ప్రత్యేకాధికారి,ఎంపీపీ

**కొడంగల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త**

కొడంగల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 128 మంది లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కులను కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్‌లు అందజేశారు.సోమవారం పట్టణంలోని కడా కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతు ప్రభుత్వం పేద కుటుంబాల్లో కళ్యాణ కాంతులు నింపేందుకు కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ అందిస్తు వారికి ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు.పేద కుటుంబాల్లో వివాహాల జరిపించేందుకు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా ఆదుకోవడంతో పేదల ఇంట్లో కళ్యాణకాంతులు నిండుకున్నట్లు పేర్కొన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంభందించి మొత్తం 128 మంది లబ్దిదారులకు చెక్కులను అందుకుంటున్నారని,చెక్కులు అందుకున్న లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చేర్మేన్ ఉషారాణి,కౌన్సిలర్‌లు రమేష్,మునీర్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,రాములు,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సీను పర్యవేక్షించిన కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యాంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్ఎల్‌సీ) జరిపేందుకు ఈసీఐఎల్‌కు చెందిన 7 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది. ఈ బృందం దాదాపు పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షలో ఈవీఎం గోడౌన్‌ను తెరిపించారు. స్థానకంగా గల 1197 బ్యాలెట్ యూనిట్లు, 947 కంట్రోల్ యూనిట్లు, 911 వీవీ ప్యాట్‌లను నిపుణుల బృదం పరిశీలిస్తుందని ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

## అనంతరావు కులకర్ణికి ఉత్తమ పిపి అవార్డు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండలంలోని వాసర్ గ్రామానికి చెందిన అనంత్‌రావు కులకర్ణి ఉత్తమ పీపీ అవార్డును అందుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్‌కు చెందిన ఓ ఘటనలో నిందితుడికి జీవితఖైదు పడేందుకు కృషి చేసినందుకు గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ పీపీగా అనంత్‌రావు కులకర్ణిని ఎంపిక చేసి అవార్డును బహుకరించారు. సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో అనంత్‌రావు కులకర్ణికి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు షికాగోయల్ అవార్డును అందచేశారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల, తిమ్మాయపల్లె గ్రామాల సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ఇథనాల్‌కంపెనీ వ్యతిరేఖ పోరాట సమితి అధ్వర్యంలో అందోళన చేపట్టారు. అందోళనలో ప్రజలు,రైతులు పాల్గొని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీతో కాలుష్యం పెరుగుతుందన్నారు. కాలుష్యం పెరగడంతో మనుషులు, పశువులు అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు ప్రాణాలకే ముప్పుతో పాటు భూగర్భ జలాలు కలుషితం చేసే అవకాశం ఉన్నందను ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపి వేసే వరకు అందోళనలు చేస్తామన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

**-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్**

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సమయంలో విశ్వరూప మహాసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాదిగలకు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చించి మాదిగలకు అనుకూలంగా తీర్పునిచ్చి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తే మాదిగల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్‌మెంట్ భూములకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణ పట్టా హక్కులను కల్పించాలన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు ఎర్రోళ్ల సంజీవులు మాదిగ, ఎర్ర లింగం, గుడ్డి కృష్ణ, జిల్లా నాయకులు బాలసాయి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశ వ్యాప్త సమ్మె : సిఐటియు

**పుల్కల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక , ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 16వ తేదీన దేశ వ్యాప్త సమ్మెకు పూనుకుంటున్నట్లు సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యా సాగర్ పేర్కొన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు పిఎస్సీ పరిధిలో సమ్మె నోటును అందచేశారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ కరోనా కట్టిడికి ముఖ్య పాత్ర పోషించిన ఆశా వర్కర్లులకు నేటికిని ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించలేదని దుయ్యబట్టారు. ఆశా వర్కర్లకు వెంటనే అవసరమైన సౌకర్యాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటిన ఈ తరుణంలో ఆశలు కనీస వేతానాలు అందుకోలేక అర్ధాకలితో కడుపులు మాడ్చుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఉన్నారు.

## సర్కిల్ నేర సమీక్ష సమావేశం

**నేరాల పురోగతి, దొంగతనాల ఛేదనపై అధికారులకు సూచనలు**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు సంబంధించిన ఎస్ఐలు, ఇన్విస్టిగేషన్ అధికారులతో సోమవారం సిఐ ఎర్రల కిరణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ జరుగుతున్న నేరాలు,వాటి పురోగతి,దొంగతనాలు,వాటి చేదనతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారు తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకుని వారికి పలుసూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, అక్కన్నపేట ఎస్ఐ తాంద్ర వివేక్, కోహెడ ఎస్ఐ సదువాల తిరుపతి, ఇన్విస్టిగేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ కౌన్సిలర్‌గా చిత్తారి పద్మ

**హుస్నాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ చిత్తారి పద్మను జాతీయ ఉత్తమ కౌన్సిలర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ సోమవారం తెలిపారు. హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో జరిగిన అవార్డు సెక్షన్స్ సమావేశంలో పద్మకు ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ పద్మ హుస్నాబాద్‌లో కౌన్సిలర్‌గా రెండు సార్లు గెలిచి వార్డులోని ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు.కరోనా విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి బియ్యం,నిత్యవపర సరుకులు పంపిణీ చేశారన్నారు.తాను ప్రాతినిత్యం వమిస్తున్న వార్డులో త్రాగునీరు,వీధి ద్వీపాలు,పారిశుధ్యం,హరితహారం,వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించి మహిళా ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్న వారి సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సూచించారు.ఎంపికైన ఈ అవార్డును ఈనెల 11న తిరుపతిలో జరిగే దక్షణ భారత బహుజన రచయితల సదస్సులో బహుకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం,ఎం గౌతమ్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**ఇంటర్ విద్యార్థి దుర్మరణం**

**జహీరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ఇంటర్ విద్యార్థి తిరిగిరాని లోకాలకు చేరిపోయిన సంఘటన సోమవారం ఉదయం జరిగింది. ఎస్ఐ కే శ్రీకాంత్ కథనం ప్రకారం... పట్టణంలోని రాంనగర్‌కు చెందిన ఈప్తి శ్రీకాంత్ ఆర్ఎల్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో విద్యను అందుకుంటున్నాడన్నారు. సోమవారం కళాశాలకు ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో కళాశాల గేడులోకి ప్రవేశిస్తుండగా జహీరాబాద్ నుంచి న్యాల్‌క ల్‌కు వెళుతున్న జహీరాబాద్ డిపో బస్సు శ్రీకాంత్ బైక్‌ను ఢీకొందన్నారు. ప్రమాదాన్ని గమనించిన కళాశాల సిబ్బంది క్షతగాత్రుడు శ్రీకాంత్‌ను జహీరాబాద్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడన్నారు.

**ఐఎస్‌సిఆర్ 17 వార్షిక సదస్సు**

క్లినికల్ రీసెర్చ్ నిపుణులు సంఘం ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రిసెర్చ్ తమ 17వ వార్షిక సమావేశాన్ని హైదరాబాద్‌లోని హోటల్ నోవాటెల్లో ఫిబ్రవరి 1న ప్రీ కాన్ఫరెన్స్ వరాప్ల మరియు 2,3 తేదీలలో రెండు రోజులపాటు ప్రధాన సమావేశాలు నిర్వహిస్తుంది. మెరుగైన రోగి ఫలితాలకోసం క్లినికల్ రీసెర్చ్‌లో మార్పులు అనే నేపథ్యంతో నిర్వహించే ఈ సదస్సులో 1800 మంది వ్యక్తులతో పాటు 300 మంది ప్రముఖ స్పీకర్లు మరియు క్లినికల్ పరిశోధకులు భారతీయ మరియు గ్లోబల్ ఫార్మాస్యూటికల్ మెడికల్ డివైస్ డయాగ్నోస్టిక్స్ కంపెనీలు రీసెర చ్ ట్రైనీలు తదితరులు ఒక చోట చేసి మార్పు ఆరోగ్య సంరక్షణ భవిష్యత్‌ను రూపొందిస్తారు.